1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com

విధి నిర్వహణలో ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలి : డీఈఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో విధుల్లో ఉన్న ఇన్విజిలేటర్లు అప్రపత్తగా ఉండాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి కోరారు. పదో తరగతి పరీక్షల కేంద్రాలను మంగళవారం పట్టణంలోని బకల్వాడ జెడ్పీహెచ్ఎస్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్‌ను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఎవరు సెల్‌ఫోన్ వాడకూడదని, మాస్ కాపీయింగ్ కు ప్రయత్నించినా, పట్టుబడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మూడో రోజు హిందీ పరీక్షలకు 12 కేంద్రాలలో 2636 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా పదిమంది గైర్హాజరయ్యారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీ నాయక్ ఉన్నారు.

ఎన్నికల అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- ఆర్డీఓ శ్రీనివాసరావు

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఎన్నికల అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆర్డీఓ జి. శ్రీనివాసరావు ఆదేశించారు .మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల అనుభవాలను దృష్టి ఉంచుకొని పొరపాటు జరగకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. రాజకీయ పార్టీలు నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 85 ఏండ్లు దాటిన ఓట్లను ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం ఉందని వారిచే దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు , ఎంఈఓ బాలాజీ నాయక్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

గాల్లో కలుస్తున్న ప్రాణాలు

- తలకు గాయాలతో మృత్యువాత
- అవగాహన లేమితో మరణాలు
- నేడు వరల్డ్ హెడ్ ఇంజూరీ ఎవర్నేస్ డే



పెద్దవూర మండలంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ ధరించకపోవడంతో ఇద్దరు మృతి చెందారు (ఫైల్)

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలోనే అత్యధికంగా తలకు గాయాలు జరుగుతున్నాయి. ప్రతి ఏడాది వివిధ కారణాల వల్ల సుమారు 15 లక్షల మండికి తలకు గాయాలు కాగా సుమారు లక్ష మందికిపైగా ప్రాణాలు గాల్లో కలస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో తలకు జరిగిన ప్రమాదాల వల్ల ప్రతి 200 మందిలోనూ ఒకరు చనిపోతుండగా దేశంలో మాత్రం ప్రతి ఆరుగురిలో ఒకరు మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా తలకు జరిగిన ప్రమాదంపై అవగాహన లేకపోవడంతో ఈ మరణాలు సంభవిస్తున్నాయి. దీనికి గాను ప్రతి ఏడాది మార్చి 20న వరల్డ్ హెడ్ ఇంజూరి ఎవర్నేస్ డేను నిర్వహించుకుంటున్నారు.

తలకు గాయాలు గల కారణాలు...

60 -70 శాతానికి పైగా రోడ్డు ప్రమాదాల ద్వారానే తలకు గాయాలవుతున్నాయి. ప్రధానంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలను నడపడం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసకుంటున్నాయి. దీనికి తోడు భవనాలు, చెట్లు, స్తంబాలపై నుంచి కిందపడడం, చిన్నపిల్లలు ఆడుకునే సమయంలో కిందపడడం, తలపై బరువైన వస్తువులు పడడం వల్ల ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల తలపై బలమైన రాళ్ళు, బరువులు పడడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

తలకు గాయమైనప్పుడు ఎప్పుడు ప్రమాదం...


తల గాయాలు మొదట చిన్నవిగా అనిపించినా కొన్ని సందర్భాల్లో తీవ్రమైన పరిమాణాలకు దారితీసే అవకాశాలు ఉంటాయి. స్పృహ కోల్పోవడం, కొన్ని క్షణాల నుంచి గంటల వరకు స్పృహ కోల్పోవడం, గందరగోళంగా అనిపించడం, మతిస్థిమితం లేకపోవడం, తలనొప్పి తగ్గకపోవడం, వికారంగా అనిపించడం, వాంతులు కావడం, ఫిట్స్ రావడం, ముక్కు చెవుల నుంచి రక్తం కారడం, మాట్లాడడం, కాళ్ల చేతులు కదిలించడంలో ఇబ్బందిగా ఉండడం, ఇలాంటి పరిస్థితులు చాలా ప్రమాదకరం. వీటితోపాటు చిన్నపిల్లల్లో, వృద్ధుల్లో, రక్తం పలుచబడే మందులు వాడేవారు తలకు గాయాలైన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఎప్పుడు శస్త్ర చికిత్స అవసరం...

తీవ్రమైన రక్తస్రావం(ఎపిడ్యూరల్ హెమరేజ్, సబ్‌డ్యూరల్ హెమరేజ్) జరిగి మెదడలో ఒత్తిడి పెరుగుతున్నప్పుడు, తీవ్రమైన పుర్రె గాయాలకు- పుర్రె ఎముక వరకు మెదడు, రక్త నాకాలపై ఒత్తిడి కలిగినప్పుడు, పదునైన వస్తువులు మెదడుకు గుచ్చుకున్నప్పుడు, రక్తస్రావం తరువాత మెదడులో నీళ్ల నిలిచి ఒత్తిడి కలిగిన సందర్భంలో తప్పనిసరిగా శస్త్ర చికిత్స చేయాలి.

తల గాయాలను నిర్లక్ష్యం చేయవద్దు...

డాక్టర్ మాచర్ల దిలీప్‌కుమార్ (న్యూరో సర్జన్, అపోలో ఆసుపత్రి మిర్యాలగూడ)



ప్రధానంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో తలకు గాయాలవుతుంటాయి. తప్పనిసరిగా రోడ్డు నియమాలను పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు కిందపడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కార్మికులు పనిచేసే చోట సరైన రక్షణ చర్యలు పాటించాలి. తలకు గాయమై చికిత్స పొందిన తరువాత గాయం తీవ్రతను బట్టి స్వల్పకాలిక లక్షణాల నుంచి దీర్ఘకాలిక సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా తలనొప్పి, వికారం, కల్లు తిరగడం, నిద్ర సమస్యలు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి లోపించడం, మూర్ఛ, నడకలో సమస్యలు, కాళ్లు, చేతులు బలహీనత, మాట స్పష్టత రాకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ప్రమాదం తరువాత పేషెంట్ స్పృహలో ఉన్నాడో లేదో పరీక్షిం చాలి . శ్వాస, పల్స్ కంట్రోల్ చేయాలి. తలకు గాయాలైన వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ప్రమాదం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రతి మహిళా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.మంగళవారం ఆమె టిటిడిసిలోని జిల్లా సమాఖ్య భవనంలో పార్లమెంటు ఎన్నికల స్వీప్ కార్యక్రమాలలో భాగంగా క్రమబద్ధమైన ఓటరు విద్య పై మహిళా సంఘాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మే నెలలో దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికలు దృష్ట్యా, ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోనే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. సరైన నాయకుడిని ఎన్నుకుంటే మన భవిష్యత్తుతో పాటు, పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. జిల్లాలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారని, ఈ ప్రభావం ఎన్నికలలో సైతం కనిపించాలని, అందువల్ల మహిళలందరు తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టినట్లు తెలిస్తే తక్షణమే సి -విజిల్ లేదా 1950 హెల్ప్ లైన్‌కు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,అడిషనల్ డీఆర్‌డీఓ శారదజిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుగా అనురాధ

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



మండల తహసీల్దార్‌గా కె.అనురాధ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె హైదరాబాద్‌లోని హెచ్‌ఎండిఏలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ దివ్య రెడ్డి హైదరాబాదులోని హెచ్‌ఎండిఏకు బదిలీపై వెళ్లారు. నూతన తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఇంజనీరింగ్ విభాగాల పనుల వివరాలను అందజేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ఆయా ఇంజనీరింగ్ విభాగాల కింద జరుగుతున్న పనులు, ప్రస్తుత పరిస్థితి పై పూర్తి వివరాలను సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఇంజనీరింగ్ అధికారులతో కోరారు. మంగళ వారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై దిశా, నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణ చందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

కాపీ రైట్స్ పొందడంపై అవగాహన

నవతెలంగాణ -నార్కట్ పల్లి

ఎంజీయూ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మంగళవారం మేధోసంపత్తి హక్కులు కాపీ రైట్స్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం లీగల్ అండ్ ఐ పి కన్సల్టెంట్ ఆచార్య జిబి రెడ్డి, సాయి ,భవాని విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు కాపీ రైట్స్ పొందడం ఎలా, ఇతరుల యొక్క పరిశోధనల నుంచి ప్రేరణ, వాటి వినియోగానికి ఉన్న హద్దులు, ప్లేగరిజం వంటి అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐపిఆర్ సెల్ బాధ్యులు డా దోమల రమేష్, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా ప్రశాంతి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

'రైతుబంధుపై మాట మార్చిన ప్రభుత్వం'

నవతెలంగాణ- చింతపల్లి

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టినహామీలను నెరవేర్చకపోగా కనీసం రైతులకు రైతుబంధు ఇవ్వని ప్రభుత్వం ఉంటే ఎంత.. లేకుండా ఎంత.. అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎలక్షన్లో ఉహ కందని హామీలు ఇచ్చి మూడు శాతం ఓట్లతో గెలిచి రైతులను నట్టేట ముంచిందన్నారు. ' ప్రమాణ స్వీకారం రోజే ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చెల్లిస్తానని, రైతు బంధు డబ్బులు పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ఇంతవరకు ఎక్కడ వృద్ధులకు వితంతువులకు , వికలాంగులకు ఆసరా పింఛన్ ఇవ్వలేదన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వకపోతే నిరాహార దీక్ష చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాములు ఎల్లయ్య మల్లయ్య, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి వద్ద రూ 9.5 లక్షల నగదు పట్టివేత

నవతెలంగణ-దామరచర్ల

మండలంలోని వాడపల్లి గ్రామ శివారులోని ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద రూ 9.50 లక్షలను పోలీసులు పట్టుకున్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్‌లో భాగంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని నెల్లూరు పట్టణానికి చెందిన పి గోపినాథ్ రెడ్డి హైదరాబాద్ నుండి నెల్లూరు వైపునకు వెళ్తుండగా, అతని కారు ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద రూ 9,50 లక్షల నగదు లభించింది. ఆ నగదు కు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించనందున అతని వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకొని , మిర్యాలగూడ రిటర్నింగ్ ఆఫీసర్‌కి అప్పగించినట్లు ఎస్ఐ రవి తెలిపారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో... యువత పోరాడాలి



నల్లగొండ టౌన్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. మల్లుస్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏండ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారన్నారు. తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవటం, వారికి శిక్షణ ఇవ్వటంలో కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం తుపాకీ పట్టి నైజాం సంస్థానానికి వ్యతిరేకంగా రజాకారులకు సింహస్వప్నంగా నిలబడ్డారని తెలిపారు. .ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధం తోపాటు నాయకులను హత్యలు చేసినప్పుడు ఆ ప్రాంతాల్లో పార్టీని కాపాడటంలో ముందు ఉన్నారని తెలిపారు. నాటి దొరలు, భూస్వాములు, నైజాం రజాకార్ల పాలిట స్వరాజ్యం సింహ స్వప్నమన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, మహమ్మద్ సలీం, మల్లం మహేష్, దండం పల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలుపరాజ సైదులు, ఎం బిక్షం, మారగొని నగేశ్, కోట్ల అశోక్ రెడ్డి, బి. పరిపూర్ణ చారి, మధుసూదన్ రెడ్డి, నర్సింహా, కందుల అశోక్, సలీవోజు సైదాచారి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు మల్లు



మిర్యాలగూడ

స్వరాజ్యం స్ఫూర్తిగా నిలిచారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్ అన్నారు. మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం సాధించిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహించాలని పార్టీ నిర్మాణ బలోపేతంకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలేబోయిన వరలక్ష్మి, ఆర్ పరశురాములు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, భవాండ్ల పాండు, సత్యనారాయణ రావు, గాదె పద్మ, పాల్వాయి రాంరెడ్డి, బీబమ్మ, పాదూరీ గోవర్ధనా, చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, రాంచంద్రు, అరుణ, కోడి రెక్క మల్లయ్య,రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని తక్కెలపాడు గ్రామంలో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చౌగానీ సీతారాములు మండల నాయకులు చౌగాని వెంకన్న ,నాయకులు గజ్జి శేఖర్, మదనాచారి, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : సమాజ మార్పు కోసం చివరి వరకు అలుపెరగని పోరాటం చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నకిరేకల్

పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాత్ర గణనీయమన్నారు. స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు మర్రి వెంకటయ్య, సాకుంట్ల నరసింహ, చెన్నబోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, పరమేష్, లగ్గిశెట్టి శ్రీను, బుచ్చి రాములు, శశికళ పాల్గొన్నారు.

నల్లగొండకలెక్టరేట్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని వారి ఆశయాలు కొనసాగిస్తామని ఐద్వా జిల్లా



నల్లగొండకలెక్టరేట్



నల్లగొండకలెక్టరేట్

ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం మండలంలోని జీకే అన్నారం గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో సంకల్ప హాస్పిటల్ , రాములబండ పీహెచ్‌సీ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని పెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. రాములబండ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రభుత్వం వారిచే డాక్టర్ తిరుమల్ డాక్టర్ భాస్కర్ గారు పద్మ సూపర్‌వైజర్, సంకల్ప ఆసుపత్రి బృందం డాక్టర్ కరీముల్లా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీ లీనా మాధురి, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రజ్వల ,చిన్న పిల్లల డాక్టర్లు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున కమిటీ సభ్యురాలు కొండ అనురాధ గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న మండల కమిటీ సభ్యులు బొల్లు రవీందర్ కుమార్ సంకల్ప ఆసుపత్రి సహాయకులు రాము శ్రీకాంత్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని వారి ఆశయాలు కొనసాగిస్తామని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ అన్నారు. ఈ రోజుఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా ఆధ్వర్యంలో) నల్గొండ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నిర్వయించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని పెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జే ఉమా, బి ఇందిరా, పి పద్మావతి, గోవిందమ్మ, యాదమ్మ, అలివేలు, నవీన, రేణుక, పద్మ మమత, లక్ష్మమ్మ, రాణి, రజిని, జమున తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితం మహిళలకు స్ఫూర్తిదాయకమని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. మల్లుస్వరాజ్యం వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ఆదరణ అనాథాశ్రమం లో పండ్లు పంపిణీ చేశారు. స్వరాజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో



నార్కట్‌పల్లి

మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు మేడి సుగుణమ్మ, కడగంచి అండాలు, జిట్ట రమాదేవి, ఆశ్రమం నిర్వాహకులు కవిత, కృష్ణ, స్వామి, సత్యవతి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఎర్ర జెండాకు వెలుగుల రూపం మల్లు స్వరాజ్యం అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు. మండలకేంద్రంలో మంగళవారం' మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, ఎల్లయ్య ,దుర్గయ్య ఉపేందర్, దుర్గయ్య, నరసింహ పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సరోజలు, అవిశెట్టి శంకరయ్య విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రం తో పాటు, మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో



చిట్యాల

మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు శీల రాజయ్య ,ఐతరాజు నరసింహ, కత్తుల లింగస్వామి, కల్లూరి కుమారస్వామి, మేడి సుగుణమ్మ , అక్కెనపల్లి నాగయ్య ,ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, బెలిజ మల్లయ్య, కురుపటి లింగయ్య, పోలగోని శ్రీశైలం, నరసింహ వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట స్వామి, రమాదేవి ,గుణగంటి కృష్ణయ్య, పబ్బు స్వామి, గోధుమగడ్డ మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె పోరాటపటిమను గుర్తుచేసుకొని విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీఐటీయూ నాయకులు ఎద్ద నరసింహ,రాజు నాయక్,మల్లేష్,రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి

నాంపల్లి: విప్లవ నిప్పు కనిక,తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత మల్లు స్వరాజ్యం అని నాంపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మంగళ వారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కోమ్ము లక్ష్మయ్య, కే.లక్ష్మయ్య, కే. శ్రీకాంత్ పాల్గొన్నారు.



దేవరకొండ

దేవరకొండ : మానవత్వం మూర్తిభవించిన వీరనారి మల్లు స్వరాజ్యం ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య సూచించారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోఆ పార్టీ నాయకులు బిజిలి లింగయ్య ,బూడిగవెంకటేష్, ఇక్బాల్ ,నల్ల శీను, ఎస్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరు

నిడమనూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతినిసీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిడమనూరులో ఘనంగా నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను పూలమాలలు వేసి నివాళు ర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య,కుంచెం శేఖర్ మలికంటి చంద్రశేఖర్ తోటపల్లి బాల నారాయణ బొడ్డు లింగయ్య వింజమూరి పుల్లయ్య వింజమూరు శివ మెరుగు రాములు బొజ్జ రాములు తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు చౌగోని నాగయ్య కోదాటిరవితేజ నాగమల్లవెంకన్న జ్యోతి లింగమ్మ చౌనమ్మ పాల్గొన్నారు.



కేతెపల్లి

అనుమతులు లేని ప్లాట్లను కొనొద్దు

నవతెలంగాణ-మునగాల

మునగాల గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను ఎవరూ కొనుగోలు చేయొద్దని తహసీల్దార్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు.ఇటీవల కాలంలో రియల్టర్లు పట్టా భూములు కొని ప్లాట్లు చేసి అమ్మకాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిం దన్నారు.ఈ విషయమై కొన్ని పత్రికలలో వార్తలు కూడా వచ్చాయని గుర్తు చేశారు.247,256,403,435,494,496, 518,514,515,550 సర్వే నెంబర్లలోని భూములలో అక్రమంగా చేసిన లేఅవుట్లకు అనుమతులు లేవని చెప్పారు.ఇలాంటి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయరాదని కోదాడ సబ్ రిజిస్టర్‌కు లేఖ ద్వారా తెలిపామన్నారు.ఈ ప్లాట్ల విషయంలో ప్రజలు తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.పూర్తి స్థాయిలో అనుమతులు వున్న ప్లాట్లనే కోనుగోలు చేయాలని కోరారు.

ఎంవీఐకి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కోదాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిలానికి పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్‌రెడ్డి, కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో అసిస్టెంట్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన జిలానిమోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం హర్షనీయమన్నారు.ఎంవీఐ జిలాని మాట్లాడుతూ అన్ని రకాల వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించి తమ వాహనాలను నడుపుకోవాలన్నారు. వాహనదారుల సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ పరిధిలో పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఇంద్రారెడ్డి,కోశాధికారి శ్రీనివాసరాజు సభ్యులు శంకర్‌రావు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి
- పలుచోట్ల వర్ధంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సీపీఐఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యురాలు మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణసాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం కీలక భూమిక పోషించిందన్నారు.భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం తుపాకీ చేతబట్టి దొరలు, భూస్వాములు,దేశముఖ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు.తన జీవితాంతం ప్రజల కోసం పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.రెండుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికై శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించారని పేర్కొన్నారు. మహిళల హక్కులకై శాసనసభలో బయట అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి



నేరేడుచర్లలో..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొని మద్యపాన నిషేధం బంద్ అయ్యేంత వరకు పోరాటం చేశారని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు.మల్లు స్వరాజ్యం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లిసైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లాపల్లి నర్సింహారావు,వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయినరవి, ఎల్గూరి గోవింద్, చిన్నపంగనర్సయ్య, నాయకులు వల్లపుదాసుసాయికుమార్, మామిడి సుందరయ్య, బొమ్మిడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆలేటి అనాథ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆలేటి అనాథవృద్ధాశ్రమంలో అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, జిల్లా కమిటీ సభ్యులు జిల్లేపల్లి నర్సింహారావు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి మామిడి



సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో... మల్లు స్వరాజ్యం సమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య అన్నారు. పట్టణంలోని సీతారాంపురంలో ఆ సంఘం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రామ్ కుమార్, సంతోష్, నిర్మల, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి దురాజ్ పల్లి దగ్గరలో ఉన్న వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కిరాణా ప్యాన్సీ అండ్ మర్చంట్ అధ్యక్షుడు బొమ్మిడిలక్ష్మీ నారాయణ స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు యాకలక్ష్మీకోటగోపి,వేల్పుల వెంకన్న, ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని అరిబండి భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలు అలవరచుకొని, సొంత గ్రామంలోని పెత్తందారులకు



కోదాడలో..

వ్యతిరేకంగా పోరాడి కూలి రేట్లు పెంపుతో మొదలైన ఆమె విప్లవ జీవితం 8 దశాబ్దాలుగా కొనసాగిందన్నారు.నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని దొరల దుర్మార్గాలకు, నైజాం రజాకార్ల ఆగడాలను ఎదుర్కొని, విప్లవోద్యమంలో తనదైన ముద్ర వేసుకున్న అలుపెరగని పోరాట యోధురాలుగా పేరొందినన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంతప్రకాష్, సిరికొండ శ్రీను, నీలా రామ్మూర్తి, కుంకు తిరుపతయ్య, పాతూరి శ్రీనివాసరావు, తాడోజు శ్రీను, అమరారపు భరత్ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆమె చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యాపాండునాయక్ పూలమాలలేసి నివాళులర్పించారు.మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్,సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు పొడిచెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని జగన్నాధపురం గ్రామంలో మహిళా సంఘం ఆ ధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు ఎస్‌కె.ఖాజాబీ, వెంపటి మైసమ్మ, వెంపటి నిర్మల,దొడ్డి సుభద్ర,బొల్లం శ్రీదేవి, కాగితాల మణెమ్మ, వీరమ్మ, సుల్తానా భేగం, బొల్లం సైదమ్మ రమణ, పద్మమదార్‌బీ,సీపీఐఎం మండల కమిటీ సభ్యులు



మునగాలలో..

ఎస్‌కె.సైదా, పాల్గొన్నారు.

అదేవిధంగా మల్లుస్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సభ సీపీఐ(ఎం) కార్యాలయంలో జూలకంటి విజయలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ,మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శివర్గసభ్యు లు బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి,షేక్‌సైదా, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి,దేశిరెడ్డి జ్యోతి,గోపిరెడ్డి మల్లారెడ్డి, వెంకటాద్రి,బోళ్ళకృష్ణారెడ్డి,ఆరె రామకృష్ణారెడ్డి, నాగరాజు,గడ్డం వినోద్, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సీపీఎం ఆఫీస్‌లో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి నిర్వహించారు.ఆమె చిత్రపటానికి సీపీఐ(ఎం) మండలకార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, మేగడ్ రాములు, సీఐటీయూ మండల కన్వీనర్ బండిగోపి, శాఖ సభ్యులు కాలప వెంకటేశ్వర్లు, అన్నపునేని మాధవరావు, అనంతుల వెంకటనారాయణ, కోటేశ్వరరావు, సైదులు, వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ఆమె మాటే తుపాకీ తోటా ..చిరుప్రాయంలో బంధూకు చేతబట్టి భూస్వాములను, నైజాం రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత,విప్లవ ధృవతార మల్లు స్వరాజ్యం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, శ్రీనివాస్, ఏసోబు ,కొండలు, సత్తిరెడ్డి, శరభందర్‌రెడ్డి, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాంబాబు, వీరబాబు పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ. కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాదగిరిరావు,మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు నిమ్మలకోటి అబ్బులు, కొమ్ము విజయకుమార్, దేవరకొండ వెంకన్న, యాదగిరి, జమలకుంట్లకృష్ణయ్య, వజ్జె సైదయ్య, కొప్పోజు యాదగిరి, దేవరకొండ బాలయ్య, ఈదుల వీరపాపయ్య, పగిడిమర్రి శేఖర్, శ్రీనివాస్, వెంకన్న,రవి, అంకిరెడ్డి, వెంకులు, మిర్యాల నర్సయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి: మల్లు స్వరాజ్యం మృతి సీపీఎం,ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,కమిటీ సభ్యులు ముత్తయ్య, విష్ణుమూర్తి,సోమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలోని తొట్ల మాల్సూర్ స్మారక భవనంలో నిర్వహించిన వర్ధంతిని పురస్కరించుకుని స్వరాజ్యం చిత్రపటానికి సీపీఐ(ఎం) మండలకార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ అనంతుల రాఘవులు, మండల నాయకులు తొట్ల అచ్చయ్య, లింగయ్య కూసు సైదులు, గజవెల్లి శ్రీనివాస్‌రెడ్డి,బాణాల



తుంగతుర్తిలో...

విజయరెడ్డి,కూసు బాలకృష్ణ, సామ వెంకట్‌రెడ్డి, దగ్గుల రామచంద్రు, శివారెడ్డి,రాంబాబు, మున్న నాగమల్లు పాల్గొన్నారు.

నాగారం:మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి పిలుపునిచ్చారు. మండలపరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, సృజన, మాణిక్యమ్మ, సుజాత, ప్రమీల, కవిత పాల్గొన్నారు.

మద్దిరాల: మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీజిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి,మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్,పోలోజు సైదులు,దీకొండ ఉపేందర్, షేక్ సైదులు,ప్రహ్లాద, మున్నా నాగరాజు పాల్గొన్నారు.

ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్ల ప్రక్రియ

నవతెలంగాణ-కోదాడరూరల్

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక కోసం ఈనెల 28న నిర్వహించే ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి గాలి శ్రీనివాస్‌నాయుడు , చింతకుంట్ల రామిరెడ్డి, నాళం రాజయ్య, ఎస్‌ఆర్‌కె మూర్తి, ఎలకా సుధాకర్‌రెడ్డి, సాధు శరత్ బాబు తమ నామినేషన్లు దాఖలు చేశారు.ఉపాధ్యక్ష పదవికి గట్ల నర్సింహారావు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, బండి వీరభద్రం, తూములూరి సీతారామరాజు, ప్రధాన కార్యదర్శి గా ఉయ్యాల నర్సయ్య, గట్ల నర్సింహారావు , బండి వీరభద్రం, సాధు శరత్‌బాబు , చింతకుంట్ల రామిరెడ్డి , తమ్మినేని హనుమంతరావు, సంయుక్త కార్యదర్శి గా కోడూరు వెంకటేశ్వరరావు , సరికొండ. హనుమంత రాజు , ఇరుకుల్ల చెన్నకేశవ రావు , షేక్ కరీముల్లా , కోశాధికారిగా కోడూరు వెంకటేశ్వరరావు, తూములూరి సీతారామరాజు, సరికొండ హనుమంత్ రాజు, గ్రంధాలయ కార్యదర్శిగా పోలూరి. హేమలత, మందా వెంకటేశ్వర్లు,షేక్ కరేముల్లా, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా వేల్పుల మోష, పోలూరిహేమలత మహిళా ప్రతినిధిగా ధనలక్ష్మి, 1వ కార్యవర్గ సభ్యులుగా దొడ్డ శ్రీధర్ , మహ్మద్ హుస్సేన్ , 2వ కార్యవర్గ సభ్యులుగా సామా నవీన్‌కుమార్ , బి దుర్గ , 3వ కార్యవర్గ సభ్యులుగా షేక్ నాగుల్‌పాషా తమ నామినేషన్లు దాఖలు చేశారు.ఈనెల 21 వ తేదీన నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత కలిగిన నామినేషన్ల వివరాలను ప్రకటించనున్నట్లు ప్రధాన ఎన్నిక అధికారి వెజెళ్ళ రంగారావు, ఉపఎన్నికల అధికారి షేక్ జానీపాష, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జునరావు తెలిపారు. 22 వ తేదీన నామినేషన్లు ఉపసంహరణ అనంతరం పోటీలో వుండే వారు వివరాలు ప్రకటించి, 28వ తేదీన ఎన్నికలు జరిపి, అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి గెలుపొందిన వారి వివరాలు ప్రకటించనున్నట్టు తెలిపారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు యాకూబ్ డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని పోనుగోడు గ్రామ పంచాయతీలో గ్రామ కార్య దర్శికి వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్ర



మాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఏండ్ల తరబడి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న కార్మికుల సమస్యలు ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉందన్నారు.అర్హులైన వారిని పంచాయతీ కార్యదర్శులుగా నియమించి,ఉద్యోగ భద్రతనిస్తూ పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు, సత్యం, నాగరాజు,బాలకృష్ణ, హరీష్, వీరస్వామి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-చివ్వెంల

పదవ తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం రెండవ రోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది.మండలకేంద్రంతో పాటు, తిరుమలగిరి (జి)లో పరీక్షాకేంద్రం ఏర్పాటు చేశారు.ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు కొనసాగనుండగా గంట ముందుగానే విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు చేరుకున్నారు.ఆయా పరీక్షాకేంద్రాల వద్ద విద్యార్థుల సందడి కనిపించింది. పదవ తరగతి పరీక్షలకు గాను చివ్వెంల జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ సెంటర్‌లో 198 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి (జి)లో 114 మంది విద్యార్థులకు గాను 111పరీక్ష రాశారు.ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు.మొత్తం 312మంది విద్యార్థులకు గాను 309మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్షాకేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఎంఈఓ గోపాల్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

చెట్లు ముందుతరాలకు మనమిచ్చే సంపద

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ముందుతరాలకు మనమిచ్చే సంపద చెట్లేనని తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం అవరణలో మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరం కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం, మంచి వర్షాలు కురవడం కోసం, ప్రకృతి సహకరించడం కోసం, ప్రతి ఒక్కరూ విధిగా పచ్చని మొక్కలను నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధరావత్ లాలునాయక్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వప్న, జూనియర్ అసిస్టెంట్లు సునీత, హజార్, నజీర్, ప్రభు, జంజరాల పిచ్చమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుని మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్గం రామచంద్రయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు కట్ట మల్లారెడ్డి,దరిపెల్లి వీరన్న, మండల నాయకులు మడ్డి లింగయ్యగౌడ్,ఉప్పుల పాపయ్య, మాజీ ఎంపీపీ గోరుగంటి మోహన్‌రావు,మాజీ ఎంపీపీ నూకబత్తినిజానయ్య,వీరబోయిన లింగయ్యయాదవ్, బొల్లెద్దు నాగయ్య ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళలో మంగళవారం ఎస్‌కె సలీంకు చెందిన సుమారు ఐదెకరాల గడ్డివాము కాలిపోయింది.గుర్తించిన సలీం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మంటలు ఆర్పేందుకు ట్యాంకర్ పైపుల ద్వారా నీటిని చల్లినా ఫలితం లేకపోయిందని బాధితుడు వాపోయాడు. కాలిపోయిన గడ్డి విలువ రూ.30 వేలు ఉంటుందని పేర్కొన్నాడు.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

నేడు సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం పట్టణంలోని కోదండరామ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పునర్నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి..దీంతో పట్టణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

రూ.4,76,900 నగదు స్వాధీనం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రామాపురం వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు పోలీసుల తనిఖీల్లో భాగంగా నాలుగులక్షలా 76వేలా 900 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.లోక్ సభ ఎన్నికలు 2024 ఎన్నికల నిమిత్తం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ అయిన రామాపురం క్రాస్ రోడ్ వద్ద రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి, సిబ్బందితో కలిసి విజయవాడ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న వాహనాల తనిఖీలలో భాగంగా మొత్తం రూ.4,76,900రూపాయలు స్వాధీనం పరుచుకొని ప్రత్యేక విభాగం ఎస్ ఎస్‌టీ టీం అధికారి వినయ్‌కుమార్‌కు అప్పగించారు.

గీత కార్మికుని కుటుంబానికి అండగా మంత్రి కోమటిరెడ్డి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

నిరుపేద గీత కార్మికుని కుటుంబానికి రాష్ట్ర రోడ్డు రవాణా భవనాలు, సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండగా నిలిచారని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.మంగళవారం తిరుమలగిరి మండలపరిధిలోని గుండెపురి గ్రామనికి చెందిన గీతకార్మికుడు పాలకుర్తి వెంకన్న తన దినసరి చర్యలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కింద పడి ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసు కున్న మంత్రి వెంకట్‌రెడ్డి రూ.లక్ష ఆర్థికసాయం అంద జేశారన్నారు.సాయాన్ని తన చేతుల మీదుగా మృతుని భార్య పాలకుర్తి పద్మకు కుమార్తె మౌనికకు అందజేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, పేరాల వీరేష్, గౌడ సంఘం అధ్యక్షులు పాలకుర్తి వీరయ్య, పెద్దగౌడు పాలకుర్తి వెంకన్న, మద్దెల సోమయ్య ,మామిడి యాదగిరి, కాసగాని శ్రీను, మెంచు అశోక్, మేంచు రమేష్,పాలకుర్తి సైదులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల సంక్షేమానికి కృషి చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్పనోళ్ల బాలరాజు అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని రిధికా ఇన్‌హోటల్లో టీఎంఆర్పీఎస్ రాష్ట్రస్థాయి భవిష్యత్ కార్యచరణ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏండ్లుగా కేంద్రం ఎస్సీ వర్గీకరణకై పాలకులు అనేక కమిటీలు వేస్తూ కాలయాపన చేసిందన్నారు. ఇంతవరకు అతీగతి లేదని దుయ్యబట్టారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో మాదిగలకు రెండు ఎంపీ సీట్లు కేటాయించాలని కోరారు. మహిళా జాతీయ అధ్యక్షురాలు నిత్యజీవక్క మరణించిన అనంతరం జాతీయ కమిటీ జాతీయ కమిటీ లేదని ఇటీవల తమ సంఘం నాయకులపై శ్రీరాములు మాదిగ అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం, రాష్ట్ర నాయకులు కొండగడుపుల సూరయ్య మాదిగ, జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు పాతకోట్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జీ పిడమర్తి కమల్, ఆత్మకూరు ఎస్ మండల నాయకులు ములకలపల్లి కోటయ్య, నకిరే కంటి వెంకన్న, రాంబాబు, కత్తి గురవయ్య, బచ్చులకూరి సైదులు, లకపాక నాగరాజు, నర్ర మేరీ, బొల్లె సుమలత, ఎల్లమ్మ, బొల్లె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-1992 ఏడాది పదోతరగతి విద్యను అభ్యసించిన మండల పరిధిలోని ఎర్రపహాడు గ్రామానికి చెందిన శ్రీరామ ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యతో మృతి చెందారు.మంగళవారం పూర్వ విద్యార్థులు (1991-1992) మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.13వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇరుగు బుచిమల్లు, నెలుట్ల కృష్ణయ్య, కోడిరవి, దీకొండ వెంకటేశ్వర్లు, ఎనిగతలకృష్ణయ్య, మొగుళ్ల రమేష్ పాల్గొన్నారు.

మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్‌కు చెక్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 65 నెంబర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై వసుంధర షాపింగ్ మాల్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ సమీపంలో ఉన్న మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ సమస్యకు మంగళవారం ఎస్ఐ సాయిరాం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్ర సమయంలో మినీఅండర్ పాస్ నుంచి ఫోర్‌వీలర్స్, ఆటోలు వెళ్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. దీంతో విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ అ మినీ అండర్‌పాస్ నుంచి మధ్యకు ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేలా బారికేడ్లను ఏర్పాటు చేసి ఫోర్ వీలర్స్, ఆటోలు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో అండర్ పాస్ నుంచి రోడ్డు దాటేవారికి ట్రాఫిక్ సమస్యలు తొలగి ప్రయాణం సాఫీగా సాగుతుందని,మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ ను నియంత్రించేందుకు స్టాపర్స్ ఏర్పాటు చేయడం పట్ల వాహనదారులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు.

దళితులను పట్టించుకోని మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోతరాజు రజిని నాలుగేండ్ల పాటు పదవిలో ఉండి ఒక్క రోజు కూడా దళితులను పట్టించుకోలేదని ప్రెస్‌మీడియా తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య అన్నారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడారు.దళితబంధుపై విచారణ జరిపించాలని అంటున్న చైర్‌పర్సన్ రజిని విచారణ జరిపితే ఎవరు దొంగలో బయటపడతారని, దానికి మేము కూడా విచారణ కోరుతామన్నారు.ఆమె దళితబంధులో చేసిన మోసాలను మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ బయటపెడ్తారనే భయంతో ఆయన చెంత చేరారన్నారు.స్థాయిని మరిచి ఎమ్మెల్యేసామేలును విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

ఓటర్లకు భరోసా కలిగిందుకు ఫ్లాగ్‌మార్చ్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మంగళవారం సాయంత్రం ఎస్ఐ పేరిక రవీందర్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్, చివ్వెంల ఎస్ఐ వెంకటరెడ్డి, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రం శివకు పరామర్శ

పెన్‌పహాడ్:మండలపరిధిలోని మాచారం గ్రామ ఆవాసం విద్యానగర్ గ్రామానికి చెందిన చిత్రం ముత్తయ్య మంగమ్మల కుమారుడు చిత్రం శివ అనారోగ్య కారణంగా సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి వెళ్లి శివను పరామర్శించి, తక్షణ సహాయంగా రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం శివకు మెరుగైన వైద్యం అందిచాల్సిందిగా వైద్య సిబ్బందిని కోరారు. పరామర్శించిన వారిలో రాజేష్ అన్న యువసేన సభ్యులు పల్లె సైదులు, ఇటికాల రోషిబాబు, చిత్రం సురేందర్, ఇటికల రాజేష్, లోడంగి విజయ్ ఉన్నారు.

రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలంలోని వివిధ గ్రామీణ రహదారులకు మరియు మంచినీటి వసతి కల్పన కొరకు వివిధ శాఖల ద్వారా 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామీణ రహదారులకు ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిధులు మంజూరు చేశారని, మండలంలోని చిల్లపల్లి నుండి ముకుందాపురం వరకు 20 కోట్ల రూపాయలు ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా మంజూరయ్యాయన్నారు. నేరేడుచర్ల నుండి దూపాడు రోడ్డుకు 2 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బీ శాఖ ద్వారా మంజూరయ్యాయన్నారు.మండలంలోని వివిధ గ్రామాల సీసీరోడ్డు పనులకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫండ్స్ ద్వారా రూ.2.30 కోట్లు,మండలంలోని వివిధ గ్రామాలకు మంచినీటి కొరత నివారణకు డీఎంఎఫ్‌టీ రూ.82 లక్షలతో బోర్లు,మోటార్లు పైపులైన్లకు మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు , మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ , మండల జడ్పీటీసి రాపోలు నరసయ్య , చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ రమణారెడ్డి మాజీ నీటి సంఘం చైర్మెన్ పారుపల్లి సత్యనారాయణ , మండల నాయకులు కొనేటి జ్యోతి బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పూట్యూరి భార్గవ సైదులు , మత్స్య శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు , పీఏసీఎస్ డైరెక్టర్ తాల్ల సురేష్ రెడ్డి, మండల నాయకులు చింత మల్ల సైదులు , మేడారం గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట కృష్ణారావు , యూత్ లీడర్ నల్లమల రాకేష్ , రోలవారి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు భారీ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్ ప్రతిష్ఠాకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డికి ఆహ్వానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కోదాడ పట్టణంలో కోదండ రామస్వామి దేవాలయం పునర్‌ప్రతిష్ఠా కార్యక్రమానికి బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మంగళవారం కోదాడ ఆ పార్టీ నాయకులు కలిసి ఆహ్వానించారు.ఆహ్వానించిన వారిలో నాయకులు ఓరుగంటి కిట్టు, పురుషోత్తం, పైడిమర్రి సతీష్, చల్ల శ్రీనివాసరావు, నాలా నరేందర్, గల్లా లక్ష్మీనారాయణ ఉన్నారు.

పరీక్షాకేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరెంటెంట్ రాజారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిన్నటి రోజున కోతుల బెడదతో మెడ పైనుండి దుంకిన మనోజ్ఞ పరామర్శించారు. అనంతరం అధికారులను ఆదేశిస్తూ పరీక్షలు ఉన్నన్ని రోజులు తగిన సిబ్బంది ఏర్పాటుచేసి కోతుల నుండి విద్యార్థులకు రక్షణ కల్పించాలని వారు ఆదేశించారు. పరీక్షలకు కేటాయించిన విద్యార్థులు హాజరైన వారు గైరహాజరైన విద్యార్థులు వివరాలను అడిగి తెలుసుకున్నారు పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని ఇతరులను ఎవరిని పరీక్ష కేంద్రంలో అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు వీరితోపాటు ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని రాజీవ్ స్మారక ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, నల్ల నరసింహ అన్నారు. మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జెల్ల భావనఋషి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబ సభ్యులకు రాజీవ్ స్మారక ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రావుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మవెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, మాజీ సర్పంచ్ గుర్రం మోహన్ రెడ్డి, రామాలయ అధ్యక్షులు కొలను మధుసూదన్ రెడ్డి, సంఘం అధ్యక్షులు సుర్కంటి మోహన్ రెడ్డి, శివాలయ అధ్యక్షుడు నాయకులు బిక్షపతి వాసుదేవ్, సర్వయ్య, శంకరయ్య, అశోక్, భాస్కర్, బాబు, పురుషోత్తం, కిరణ్, స్వామి, నరసింహ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్
- జిల్లా వ్యాప్తంగా మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి కార్యక్రమాలు



భువనగిరిలో..

నవతెలంగాణ-భువనగిరి

వీర తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి దల నాయకురాలుగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీరనారిగా మల్లు స్వరాజ్యం నిలిచారని వారి స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడారు. మల్లు స్వరాజ్యం చిన్న వయసులోనే పేద ప్రజల వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రజాకారులపై తుపాకీ చేత పట్టి తిరుగుబాటు చేసిన గొప్ప వీరనారి అని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు లేకుండా కమ్యూనిస్టుల పాత్ర లేకుండా పోరాటం లేదు అని తెలిపారు.



భువనగిరిలో..

ఈ నేపథ్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి దేశ సమైక్యతను సెక్యులరిజాన్ని కాపాడాలని వారు కోరారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు వనం రాజు, లావుడియ రాజు, ఎండి సలీం, వడ్డబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

వీరనారి మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబించే మహిళా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో బహార్పేటలో నిర్వహించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి నైజాం నిరంకుశ విధానాలను గెరిల్లా యుద్ధ వ్యూహంతో పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో. ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు దండుస్వరూపం, ఐద్వా పట్టణ నాయకురాలు ఉదయగిరి సుజాత, బి. భావన, బి. రమ్య, కె. అనిత, కె. లక్ష్మి, బి. జయశ్రీ, బి. లక్ష్మి సాలమ్మ రామలక్ష్మి, చున్నూ నాగరాణి, నవ్య తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్..

ఆలేరుటౌన్: బాంచన్ నీ కాల్మొక్త దొర అన్న మట్టి మనుషులచే బంధూకులు పట్టించిన వీరనారి మల్లు స్వరాజ్యం అని సీపీఐఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భం పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతంలో వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా తన 12 ఏళ్ల వయస్సు లోనే, దొరలు, జాగిర్దారు లపై, భూమి, భుక్తి కోసం ఎర్రజెండా నీడలో పోరాటం చేసిన ఉక్కు మహిళ మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌల్, నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, చౌడబోయిన యాదగిరి, కొండం సుధాకర్ రెడ్డి, తాడురు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్: భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల దోపిడీ విముక్తి కోసం పోరాడిన వీరవనిత మల్లు స్వరాజ్యమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య కాలనీలో మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ



మోత్కూరు..

సందర్భంగా రాములమ్మ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రామాలను కదిలించి ప్రజలను చైతన్య వంతం చేయడంలో మల్లు స్వరాజం మని ముందుండి పోరాటం చేసి దున్నే వాడికి భూమి, పండించిన వాడికే పంట అన్ని సంఘాలు పెట్టి విష్ణురూ ధోరలను తరిమి కొట్టడంలో కీలక పాత్ర పోషించి పేద ప్రజలకు న్యాయం కోసం పోరాడిన వీర వనిత మల్లు స్వరాజం అని అన్నారు. తుంగతుర్తి లో ఎమ్మెల్యే గా పని చేసి నియోజకవర్గ స్థాయిలోను ప్రజలను ప్రజల హక్కులను కాపాడుకోవడంలో కీలకపాత్ర పోషించిన నిస్వార్థ మహిళ మల్లు స్వరాజం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకట్నర్సు, సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు.అనిల్ కుమార్,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య,గుండు లక్ష్మీ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సీపీఐ(ఎం) మండల, మున్సిపాలిటీ కమిటీల ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా, మండల నాయకులు



చౌటుప్పల్..

పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్.డి.పాషా, మండల, మున్సిపాలిటీ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా, నాయకులు కొండె శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల దాసు, బాతరాజు దశరథ, ఇట్టబోయిన శేఖర్, మానె సాలయ్య, బోయ యాదయ్య పాల్గొన్నారు.



సీజ్ చేసిన వాటిని పోర్టల్లో నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ పోర్టల్లో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె జెండగే నోడల్ అధికారులకు సూచించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ యాప్, వెబ్ పోర్టల్ వినియోగంపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల పారదర్శకత నిర్వహణలో భాగంగా ఎన్నికల నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీముల నిఘా, పర్యవేక్షణలో పట్టుకున్న డబ్బు, మద్యం, బంగారం, డ్రగ్స్ విలువైన వస్తువుల వివరాలను పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశర్లు, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సిఇఓ విష్ణువర్ధన్ రెడ్డి, సెంట్రల్ జి.ఎస్.టి. అధికారి అభిలాష బిస్త్, ఇన్ కం టాక్స్ అధికారి శ్రీనివాసరావు, స్టేట్ సేల్ టాక్స్ అధికారి పద్మ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మండలంలో ఇటీవల మృతి చెందిన కూరెళ్ళ లక్ష్మి, నేవూరి మహిపాల్ రెడ్డి, కామీల వెంకటయ్య, కుటుంబాలను మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కూరెళ్ల లక్ష్మి, బుజీలాపురం గ్రామంలో నేవూరి మైపాల్ రెడ్డి, మండలంలోని దాచారం గ్రామంలో కామీల వెంకటయ్య, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు 5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కారుపోతుల వెంకన్న, మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు నాగేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ భద్రత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతి ఒక్కరూ భద్రత ప్రమాణాలు పాటించి సురక్షితంగా ఉండాలని రాచకొండ ట్రాఫిక్ ఏఎస్ఐ ఇద్దయ్య కోరారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్‌లో 53వ జాతీయ భద్రత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని వలిగొండ రోడ్డు నుండి దివీస్ కంపెనీ వరకు దివీస్ ఉద్యోగులతో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉద్యోగులందరూ హెల్మెట్లు ధరించి రోడ్డు సేఫ్టీ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు జానయ్య, వీరయ్య మహేశ్, రంగారావు, దివీస్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ మోత్కూర్



ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగారిగారి ప్రీతంను హైదరాబాదులోని ఆయన నివాసంలో మోత్కూర్‌కు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. సందర్భంగా చైర్మెన్ నాగారిగారి ప్రీతం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సంక్షేమం కోసం ముందు ఉండి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు డాక్టర్ వెంకటేశ్వర్లు (తేజ) బి సి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ మండల నాయకులు కూరేళ్ల ఉప్పలయ్య గనగాని నర్సింహ బుంగపట్ల యాకయ్య చిర్రాబోయిన కొమురయ్య ఎవరెస్టు యూత్ అధ్యక్షులు బాలెంల మధు యువజన సంఘం మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ఆయాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, ఎదుర్కోలు, అన్నదానం, స్వామివారి రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చెన్నగోని అంజయ్యగౌడ్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, దేవాలయకమిటీ అధ్యక్షులు సుర్కంటి మహేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పాశం సంజయ్‌బాబు, కోశాధికారి ఉష్కాగుల రమేశ్‌గౌడ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, దేవాలయకమిటీ సభ్యులు సుర్కంటి కనకారెడ్డి, చెవగోని వెంకటేశ్‌గౌడ్, సుర్వి అంజయ్యగౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దొడ్డి రాములు, పిల్లలమర్రి మధుసూదన్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, కానుగు శేఖర్, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల మోహన్‌రెడ్డి, మహిళలు, కోలాట కళాకారులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



మండలంలోని కాచారంలోని కైలాసపురం శ్రీ గౌరీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం, ప్రత్యేక పూజలు ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు పలు ప్రాంతాల నుండి హాజరైన భక్తులకు సిద్దిపేట వాస్తవ్యులు మొరంశెట్టి శ్రీనివాస్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ 4 ఫౌండర్స్ వ్యవస్థాపకులు సామ శ్రీధర్, గౌరిశెట్టి శ్రీనివాస్, పంజాల వెంకన్న గౌడ్ లు, జోగుని సత్యనారాయణ లక్ష్మీ దంపతులు, శ్వేతా ప్రవీణ్లు, సాంబ కన్నయ్య లక్ష్మీ దంపతులు, నంగునూరు ఆర్యవైశ్య కోశాధికారి పాత సురేష్ గుప్తా, దేవరపల్లి శివకుమార్, ముఖ ప్రభాకర్ గుప్తా దంపతులు, జయిన శ్రీనివాస్ దంపతులు, రవీందర్, శ్రీనివాస్ నాయుడులు తదితరులు పాల్గొన్నారు.



సబర్బన్ బస్సులు నడపాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భూదానోద్యమానికి నాంది పలికి నేడు చేనేత వస్త్రాలకు దేశ విదేశాల్లో గుర్తింపు పొందిన భూదాన్ పోచంపల్లికి సబర్బన్ బస్సులు నడపాలని మంగళవారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్ హైద్రాబాద్‌లోని మినిస్టర్ కోటర్స్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి హైద్రాబాద్‌కు అతి సమీపంలో ఉన్న భూదాన్ పోచంపల్లి వరకు సబర్బన్ బస్సులు నడపాలని కోరారు. దిల్ సుఖ్ నగర్ నుండి పోచంపల్లి వరకు పోచంపల్లి నుండి భువనగిరి వరకు బస్సుల పరిమితి పెంచాలని కోరినట్టు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్ర చందు,పెంట నవీన్, చేరాల మహేందర్ ఉన్నారు

టీయూఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గణేష్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా సురపంగ గణేష్‌ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టోఫర్ ఆదేశాల మేరకు మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులకు నియోజకవర్గ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కదిరేణి స్వామి, మల్లం వెంకన్న, మంటి రమేష్, శంకర్, లింగయ్య పాల్గొన్నారు.

చలో కమిషనరేట్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేపు (మార్చి 21న) చలో కమిషనరేట్-హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి గుడ్డేటి పాపయ్య మంగళవారం పిలుపునిచ్చారు. గత 7,8 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల కోసం చలో పంచాయతీరాజ్ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మద్యం దుకాణాల్లో తనిఖీ



నవతెలంగాణ-మోత్కూర్

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మంగళవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ ప్రొహిబిషన్ జిల్లా ఈఎస్ సెగ్గం సైదులు, సిఐ కాయతి రవిచంద్ర కలిసి మద్యం దుకాణాల్లో తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మద్యం బయటికి వెళ్లకుండా చూస్తామని, బెల్టు షాపులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వారి వెంట ఎస్సై క్రాంతి, సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'భూసార పరీక్షలు అందరి బాధ్యత'



నవతెలంగాణ-భువనగిరి

భూసార పరీక్షలు నిర్వహించుకోవడం అందరి బాధ్యత అని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మధుబాబు మరియు వారి బృందం నాబార్డు తెలంగాణ వారు సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార సంరక్షణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఇందుల్లో భాగంగా అజీవ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి శిక్షణా కార్యక్రమంలో అనేక అంశాలపై శిక్షణఇచ్చారు. అంతే కాకుండా రైతు మహిళలకు భూసారపరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు. కేవలం 40 నిమిషాల్లోనే ప్రధాన పోషకాలతో పాటూ 11 సూక్ష్మ ధాతువుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్‌పిఓకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వినయ్ కుమార్ మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డా.మంగళీప్ టూటీ వివిధ వరి రకాలు,వాటి విశిష్టతలు, పంటలఅధిక దిగుబడికి మెళు కువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళుకువలు, రకాలు, యాజమాన్య పద్ధతులపై డా.చైతన్య వివరించారు. రైతు మహిళా సభ్యుల సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం పీస్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ, స్వరూప, మౌనిక, అనురాధ మరియు 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

సమాచార హక్కు కమిషన్ ప్రక్షాళన అభినందనీయం

- మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సమాచార హక్కు కమిషన్ ప్రక్షాళనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం హర్షణీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కెవిఆర్ ఫంక్షన్ హాల్‌లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్టిఐ చట్టం నిర్వీర్యం అయ్యిందని దాని ప్రక్షాళనకు కట్టుబడి తమ ప్రభుత్వం పని చేస్తుందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 150 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం అర్హణీయమన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాధ కృష్ణారెడ్డి,సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, మాజీ సర్పంచ్ అకవరం మోహన్ రావు, ఎర్ర జాన్సన్, సురుపాంగ శివలింగం, డాక్టర్ లక్ష్మి నారాయణ, సోమిరెడ్డి, బాలస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్టే కొట్టివేసిన హైకోర్టు.. ఎంపీపీకి పదవీ గండం !

నవతెలంగాణ-సంస్థ నారాయణపురం

నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్ చందర్ రెడ్డికి పదవి గండం తప్పే పరిస్థితి కనబడడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో తెచ్చుకున్న స్టేను తాజాగ హైకోర్టు కొట్టివేయడంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. ఏప్రిల్ 1న అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టనున్నట్లు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి ఎంపీటీసీలకు నోటీసులు అందజేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు మండల పరిషత్ అధికారి ప్రమోద్‌కు ఆర్డీవో నుంచి రాతపూర్వకంగా సమాచారం అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఎంపీపీ గుత్తా ఉమాపై అవిశ్వాసం పెట్టేందుకు 2023 జూలై 6న 11 మంది ఎంపీటీసీలు రాత పూర్వకంగా అప్పటి ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. దాంతో అదే నెల 28న అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం పెట్టగా.. ఉమాదేవి హైకోర్టును ఆశ్రయించింది. అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టే సమావేశాన్ని నిలిపివేయాలంటూ స్టే తీసుకొచ్చింది. దీంతో అవిశ్వాస తీర్మాణ సమావేశం ఆగిపోయింది. తిరిగి కొంతమంది మంది ఎంపీటీసీలు కోర్టును ఆశ్రయించారు. ఎంపీపీ తెచ్చుకున్న స్టే ను హైకోర్టు కొట్టేసింది. దీంతో ఏప్రిల్ 1న తిరిగి అవిశ్వాస తీర్మాణ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీలకు చౌటుప్పల్ ఆర్డీఓ నుంచి నోటీసులు అందినట్లు తెలుస్తుంది. ఎంపీపీ బిఆర్ఎస్ నుండి గెలుపొందగా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్లో చేరింది. మండలంలో మొత్తం 13 మంది ఎంపీటీసీలు ఉండగా టిఆర్ఎస్ 9, సిపిఐ(ఎం)2, సిపిఐ1, కాంగ్రెస్1 చొప్పున ఉన్నారు. కాంగ్రెస్ నుండి గెలుపొందిన రాచకొండ ఎంపీటీసీ బీఆర్ఎస్‌లో చేరింది. సిపిఎంకు చెందిన గూజ్జ ఎంపీటీసీ దూడ వినోద్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం ఉన్న 12 మంది ఎంపీటీసీలలో 9 మంది టిఆర్ఎస్, కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ఒకటి చొప్పున ఉన్నారు. ఏప్రిల్ ఒకటిన నిర్వహించే అవిశ్వాస తీర్మానంలో టిఆర్ఎస్ ఎంపీటీసీలు ఎంపీపీకి వ్యతిరేకంగా ఓటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఎంపీపీకి పదవి గండం తప్పే పరిస్థితి కనబడడం లేదనే చర్చ సాగుతోంది.

ధాన్యానికి మంచి ధర ఇప్పించి రైతులను ఆదుకోవాలి

- ఆర్డీవోకు రైతు సంఘం వినతి

నవతెలంగాణ -మిర్యాలగూడ

ధాన్యానికి మంచి ధర ఇప్పించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ శ్రీనివాసరావుకు వినతి పత్ర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైనప్పుడు మిల్లర్లు సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2700 చొప్పున ధర ఇచ్చారని, ఇప్పుడు మిల్లర్లు సిండికేట్ గా మారి ధర తగ్గించి రైతులను అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నాణ్యత గల ధాన్యానికి కూడా 2200, 2300 మాత్రమే ధర ఇస్తున్నారని అది కూడా రోజుల తరబడి మిల్లుల వద్ద పడిగాపులు చేయించి చివరికి ధాన్యం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చొరచూపి మంచి ధరతో ధాన్యం కొనుగోలు చేసేలా రైస్ మిల్లర్లపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాల్వాయి రామ్ రెడ్డి, రవి నాయక్, కె. వెంకటరెడ్డి, చౌగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బధిరుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన ప్రాణిక్ హీలర్ గ్రాండ్ మాస్టర్ చౌవాకోక్ సుయ్ మహాసమాధి రోజును పురస్కరించుకొని మంగళ వారం దాతలు కొందరు మండల పరిధిలోని కేస్య తండా వద్ద ఉన్నటువంటి సోలిడార్ తెలంగాణ బధిరిల పాఠశాలలో అన్నదానం, పండ్లు, వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు వింజమూరి సత్యనారాయణ, చంద్రమౌళి, సాధువులు సి హెచ్ శ్రీహరి, గోపాలచారి ,ఏరుకొండ రాము, నాగార్జున రెడ్డి ,వెంకటేశ్వర్లు ,జగన్ బచ్చు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సుధాకర్ ,పాఠశాల నిర్వాహకులు భాస్కర్, చంద్రయ్య ,సైదా తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు ,వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయ కమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయునిగూడెంలో మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె కుటుంబసభ్యులు నిర్మించిన మల్లు స్వరాజ్యం స్మారక కళావేదికను ఆయన ప్రారంభిం చారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ తరానికి ఆమె ఒక స్ఫూర్తి అని, ఆమె పోరాటం అందరికీ ఆదర్శమన్నారు.తుపాకీ పట్టి నిజాం కడగల్లాలించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు.ఆడవాళ్ల అబలలు కాదు సభలు అని నిరూపించిన యోధురాలు అన్నారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్ దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పూస్తుందన్నారు.ఇది ఆనాటి అమరవీరుల త్యాగానికి ద్రోహం చేసినట్టునని బీజేపీపై మండిపడ్డారు.వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు.దేశంలో బీజేపీ మతసామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న కుట్రలను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు, రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశానికి బీజేపీ ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరం దాని ఆర్ఎస్ఎస్ భావజాలమన్నారు.నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజ్యమని, ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు.నాడు తుంగతుర్తి నియోజకవర్గం లో జరిగిన దాడులను, ఘర్షణలు హత్యల నుండి పార్టీ క్యాడర్ ను కాపాడిందన్నారు. నేటి యువత కు ఆమె జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణలో మొట్టమొదటగా తుపాకీ పట్టిన మహిళగా మల్లు స్వరాజ్యం కీర్తి ఘటించారన్నారు.ఆమెను పట్టిస్తే రూ.10000 బహుమతి ఇస్తానని ఆనాడు నైజాం ప్రకటించడం అంటే ఆమె ఎంత గొప్పగా పోరాడారో అర్థం అవుతుందన్నారు. మహిళ ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్సూచి అన్నారు.ఆమె జీవితాంతం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకురాలన్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ పోరాటం జరిగితే అక్కడ మల్లు స్వరాజ్యం ప్రత్యక్షమయ్యే వారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరోలిందన్నారు. మహిళలకు సంపూర్ణ స్వరాజ్యంరావాలని ఆమె నిరంతరం తపించేవారని ఆ దిశగా అనేక ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. చట్ట సభలకు వన్నెతెచ్చిన మహానేత అన్నారు. ప్రస్తావిస్తే అధికార పార్టీ నాయకులు హడలిపోయే వారన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ రాజకీయ నాయకురాలు పాదూరి కరుణ,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, పార్టీ త్రీ టౌన్ కార్యదర్శిమేకనబోయిన శేఖర్,11వ వార్డు కౌన్సిలర్ఎడ్ల గంగాభవాని, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్గూరి వెంకటేశం, బీఆర్ఎస్ గామ శాఖ అధ్యక్షులుముత్యాల పిచ్చయ్య,ప్రముఖ న్యాయవాది మల్లు కపోతంరెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులుమల్లు వెంకటరామిరెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసర్ల వీరారెడ్డి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మందడి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కామల్ల లింగయ్య, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మాణిక ఎల్లయ్య,నారాయణ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

- ఒకే జాతి ఒకే జెండా ఉండాలన్నదే బీజేపీ లక్ష్యం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు



మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు, కర్షకులు అడ్డుకోవడానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ దేశంలో ఒకే జెండా ఒకే మతం ఉండాలనే దురుద్దేశంతో ఉన్నదని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇటీవల మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో ప్రాథమిక సభ్యత్వం నుండి తగ్గించడం జరిగిందనిమండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి , యాట యాదయ్య , సాగర్ల మల్లేష్ , కొంక రాజయ్య , రాములు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల సందడి షురూ

- సన్నాహాల్లో దూసుకెళ్తున్న కాంగ్రెస్
- అభ్యర్థుల ఎంపికలో తేల్చుకోలేకపోతున్న బీఆర్ఎస్
- క్షేత్రస్థాయి కార్యాచరణతో సీపీఐ(ఎం)
- అభ్యర్థులను ప్రకటించిన జాడలేని బీజేపీ



నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ప్రధానంగా శనివారం ఎన్నికల నగారా మోగడంతో సార్వత్రిక సమరం మొదలైంది. దీంతో ఉమ్మడి జిల్లాలో ఎన్నికల్లో తలపడేందుకు సిద్ధమైన రాజకీయ పక్షాల నేతలు రంగంలోకి దిగారు. అసెంబ్లీ ఎన్నికల విజయంతో ఉత్సాహంలో ఉన్న కాంగ్రెస్ ఇతర పక్షాల కంటే వేగంగా అడుగులు వేస్తుండగా ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన ప్రతికూల ఫలితాల నుండి బీఆర్ఎస్ ఇంకా తేరుకోలేక పోతుంది. కాగా సీపీఐ(ఎం) మాత్రం క్షేత్రస్థాయి కార్యక్రమాలతో దూకుడు పెంచింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అభ్యర్థులు దొరక్కపోవడంతో బీఆర్ఎస్ నుండి వలస వచ్చిన వారికి టిక్కెట్లు కేటాయించారు.ఇక ప్రాథమికంగా అభ్యర్థుల కసరత్తు పూర్తి చేసిన ఎన్నికల బరిలో నిలిచే వారి ఎంపికలో ఇంకా ఏ పార్టీ కూడా సరైన నిర్ణయాన్ని వెల్లడించకపోవడం తో స్థానికంగా స్తబ్దత నెలకొంది. ఈ క్రమంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలలో 11 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ అదే స్పీడ్‌తో నల్లగొండ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల్లో విజయం సాధించాలని పట్టుదలతో ఉన్నది. ఇకపోతే నల్గొండ స్థానానికి అభ్యర్థిగా జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించిన విషయం తెల్సిందే.

హాట్ టాఫిక్‌గా భువనగిరి ఎంపీ టిక్కెట్...

కాంగ్రెస్‌లో భువనగిరి ఎంపీ టికెట్ కోసం చాలా మంది ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ టికెట్ కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నిహితుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి కుటుంబం నుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోదరుడు మోహన్‌రెడ్డి కుమారుడు సూర్య పవన్‌రెడ్డి,బీసీ సామాజికవర్గానికి చెందిన, ఎస్ఆర్ఐ, ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఉన్న చల్లా తేజ,సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఎంపీ టిక్కెట్‌పై ఆశలు పెట్టుకోగా....ఇక పార్టీలో చేరబోతున్నట్టు వార్తలు వస్తున్న బీఆర్ఎస్ నేతలు గుత్తా అమిత్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి కూడా టిక్కెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.దీంతో భువనగిరి ఎంపీ టికెట్ హాట్ టాపిక్‌గా మారింది.

అభ్యర్థి ఎంపికపై తేల్చుకోలేకపోతున్న బీఆర్ఎస్

అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరపరాజయం పొందిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల ఎంపికలో ఎటు తేల్చుకోలేకపోతున్నది. ప్రధానంగా చాడకిషన్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్‌రెడ్డి రెండు పార్లమెంట్ స్థానాల నుండి టిక్కెట్ ఆశించి డ్రాప్ అయిన విషయం తెల్సిందే. ఇక ప్రస్తుతం మాత్రం నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరు బాగా వినిపిస్తోంది.చెరుకు సుధాకర్ కూడా రేసులో ఉన్నారు. భువనగిరి లోక్‌సభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, సీనియర్ నేతలు జిట్టా బాలకృష్ణారెడ్డి, క్యామ మల్లేష్‌తో పాటు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనయుడు ప్రశాంత్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి.అదేవిధంగా చాడ కృష్ణారెడ్డి, తేరా చిన్నపరెడ్డి కూడా టికెట్ ఆశిస్తున్నారు. కాగా ఉమ్మడి జిల్లాకు పెద్దదిక్కుగా పెద్దన్న పాత్ర పోషిస్తున్న మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి అభ్యర్థి ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. కానీ ఏది ఏమైనా నల్గొండ,భువనగిరిల అభ్యర్థి ఎంపిక మాత్రం బీఆర్ఎస్‌కు కత్తిమీద సాములా మారింది.

క్షేత్రస్థాయి కార్యచరణ అమలు చేస్తున్న సీపీఐ(ఎం)

బీజేపీ ఓటమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పనిచేస్తుంది.ఈ క్రమంలో భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తామని పార్టీ ప్రకటించిన విషయం విధితమే.అదేవిధంగా ప్రాథమిక స్థాయి నుండి పార్టీ కసరత్తు చేస్తుంది.

బీజేపీలో కనిపించని సందడి....

ఇక మోడీ ప్రభుత్వం నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలో నిలుస్తున్న బీజేపీ రెండు పార్లమెంట్ స్థానాలలో ఆపార్టీ సందడి కనిపించడం లేదు. ప్రధానంగా నల్గొండ, భువనగిరి యాద్రాద్రి పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసేందుకు ఎవరు కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించక పోవడంతో బీఆర్ఎస్ నుండి వలస వచ్చిన బూర నర్సయ్యగౌడ్‌కు భువనగిరి ఎంపీ స్థానం నుండి టిక్కెట్ కేటాయించగా మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి కి నల్లగొండ స్థానం కేటాయించిన విషయం తెలిసిందే. కాగా అభ్యర్థులను ప్రకటించినప్పటికి ఉమ్మడి జిల్లాలో సందడి కనిపించడం లేదు.

ఎన్నికల షెడ్యూల్ పూర్తి వివరాలు

కాగా ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేషన్ జారీ కానున్నది.అదేవిధంగా ఏప్రిల్ 25వ తేదీన నామినేషన్ల చివరి గడువుగా, 26న నామినేషన్ల పరిశీలన, 29 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది.మే 13న పోలింగ్ జరగనున్నది.జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో ప్రధాన పార్టీలన్నీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

- అక్రమ రవాణా కట్టడికి బందోబస్తు
- అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



శాంతిభద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ అని అడిషన్ ఎస్పీ రాములునాయక్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని వన్ టౌన్ పరిధిలో గల లైన్ వాడ, ఓల్డ్ సిటీ, చౌరస్తా,పీవీన్ టాకీస్, అక్కాచెల్మ, ఫూల్ సెంటర్, యాదవ సంగమ్, క్లాక్ టవర్ ప్రకాశం బజార్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా సమస్యాత్మక ఏరియాలలో, గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో కూడా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్‌బి డీఎస్పి రమేష్, సీఐలు సత్యనారాయణ, దానియల్, కరుణాకర్, ఎస్ఐ లు శంకర్, నాగరాజు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత




నవతెలంగాణ- మిర్యాలగూడ

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు సివిల్ సప్లై అధికారులు మంగళవారం పట్టుకున్నారు. పట్టణ శివారులోని వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో పీడీఎస్ బియ్యం లారీల్లో తీసుకొచ్చి కాళీ ప్రదేశంలో వడబోసి శుభ్రం చేస్తుండగా అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ విషయాన్ని సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరిశీలించి పీడీఎస్ బియ్యం గా నిర్ధారించారు. బియ్యం శుభ్రం చేస్తున్న కూలీలను వివరాలను అడిగి తెలుసుకోగా కూలీ ఇస్తామని చెప్పడంతో తాము శుభ్రం చేస్తున్నామని ఓనర్లు ఎవరో తమకు తెలియదని చెప్పారు. ఈ మేరకు పోలీసులు లారీలు సీజ్ చేసి బియ్యం స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ- పెద్దవూర



ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజు చేసినట్టు ఎస్ఐ వీరబాబు తెలిపారు . ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దగూడెం గ్రామామికి చెందిన మర్రి పరమేష్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను పెద్దగూడెం వాగులోనుంచి అక్రమంగా తరలిస్తుండగా సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. అదేవిదంగా అనుముల మండలం అనుముల గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ విషయం మై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

'ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు కీలకం'

నవతెలంగాణ-కోదాడరూరల్



దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పట్టణం లోని త్రివేణి డిగ్రీ కాలేజీలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు కీలకమని చెప్పారు. దేశభవిష్యత్‌ను నిర్దేశించే ఎన్నికలలో ఓటుహక్కు వున్న ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ధనిక, పేద, ఆడ, మగా అన్న బేధం లేకుండా 18 ఏండ్లు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించారని చెప్పారు. ఎన్నికల సమయంలో నాయకులు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు కుటిల యత్నాలు చేస్తారని, ఆ ఉచ్చులో పడవద్దని చెప్పారు.ఈ సందర్భంగా సీ-విజిల్ యాప్ పనితీరు, దానిని డౌన్లోడ్ చేసుకుని వినియోగించే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అడ్వకేట్ కన్నెబోయినఉషారాణి, వాగ్దేవి విద్యా సంస్థల చైర్మెన్ బాణాల వసంత వెంకట్‌రెడ్డి, నల్లగొండ కోఆర్డినేటర్ సిరికొండ శ్రీనివాస్, టౌన్ ఎస్ఐ రంజిత్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక చందా శ్రీనివాస్, రామరమేష్, మేకల శ్రీహరి,కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.1.9 లక్షల నగదు, మద్యం బాటిళ్లు సీజ్

నవతెలంగాణ-కేతపల్లి

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నిబంధనలో భాగంగా మంగళవారం 65వ నెంబర్ జాతీయ రహదారిపై కొర్లపాడు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. రూ. లక్షా 99 వేల నగదు పట్టుబడిందని ఎస్ఐ శివతేజ తెలిపారు. మండల కేంద్రంలో అక్రమంగా అమ్ముతున్న మద్యం సీసాలను సీజ్ చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏబీసీడబ్ల్యూఓను వెంటనే సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేశ్, శంకర్


నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో వర్కర్ల నియామకంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడి, వర్కర్ల నుండి లక్షల రూపాయలను వసూలు చేసిన ఏబీసీడబ్ల్యూఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని, విషయంపై విజిలెన్స్ అధికారులచే విచారణ చేయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన బీసీ వెల్ఫేర్ అధికారులు వర్కర్ల నియామకంలో అక్రమాలకు పాల్పడటమే కాకుండా, పార్ట్ టైం వర్కర్ల నుండి కూడా ముక్కు పిండి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. బాధితులంతా ఒక్కొక్కరిగా తమ గోడును వెల్లడిస్తున్నారని తెలిపారు. ఒక్కొక్క వర్కర్ నుండి లక్షకు పైగా వసూలు చేశారని, ఆ డబ్బులను ఏబిసి డబ్ల్యూఓ తో పాటు ఏజెన్సీ నిర్వాహకుడు తీసుకున్నాడని, అంతేకాకుండా ఆ శాఖలో ఓ ప్రధాన విభాగంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి పాత్ర కూడా ఇందులో ఉందని ఆరోపించారు. కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ చేయించి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బుడిగ వేంకటేష్, స్వామి, నవదీప్, అంజలి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రం, ఆధార్ సెంటర్ పై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు


నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని కుర్మేడ్ గేట్ మీద ఉన్న మీ సేవ కేంద్రం ఆధార్ సెంటర్ల నిర్వాహకులపై చర్య తీసుకోవాలని కోరుతూ వినియోగదారుడు గాదరి జంగయ్య మంగళవారం కలెక్టర్ కు, ఎస్పీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుర్మేడు గేటు మీద ఉన్న మీసేవ కేంద్రం, ఆధార్ సెంటర్లలో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఈనెల 11న మీసేవ కేంద్రంలో పీఎం విశ్వకర్మ ఆన్లైన్ చేయమని అడగగా దురుసుగా మాట్లాడి, చెప్పుతో కొడతాను అని మీసేవ నిర్వాహకుడు అన్నాడని స్థానిక తహసిల్దార్ కు, స్థానిక పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఏమైందో తెలియలేదన్నారు. కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా , ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తనపై రిటర్న్ కేసు పెట్టారని, అందువల్లనే మీసేవ, ఆధార్ సెంటర్ లపై చర్య తీసుకోవాలని జిల్లా అధికారులకు వినతి పత్రం ఇచ్చానని వారు తెలిపారు .

పేపర్ కంపెనీలో మంటలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని బాపూజీనగర్‌లో విజయ పేపర్ ట్యూబ్ కంపెనీలో మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు వ్యాప్తించాయి. పరిశ్రమ నిర్వాహకులు కొత్త మిషన్ ఫిట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు వెల్డింగ్ మిషన్ పేలి సుమారు టన్ను మేర ట్యూబ్ పేపర్ దగ్ధమైంది. నివాసగృహాల నడుమ భారీ స్థాయిలో మంటలు వ్యాప్తించి పొగ విస్తరించడంతో స్థానికులు ఒక్క సారిగా ఆందోళనకు గురయ్యారు.

చిరుధాన్యాల్లో పోషక విలువలు

- అంగన్వాడీలో పోషన్ పక్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ



చిరుధాన్యాలలో పోషక విలువలు ఉంటాయని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ కోరారు. మంగళవారం పట్టణంలోని సీతారాం పురం సెక్టర్ల్ లోని అంగన్వాడి సెంటర్లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పోషక విలువలు కలిగిన కూరగాయలు ఆహార పదార్థాలు చిరుధాన్యాలను ప్రదర్శనలో ఉంచి వివరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని రక్తహీనత బారి నుండి బయటపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కలమ్మ, సోమేశ్వరి, చాంద్ సుల్తానా, నర్సమ్మ, లక్ష్మీదేవి, లలిత, ప్రసన్న, ఆశావర్కర్ పాల్గొన్నారు.

పూటకో పార్టీ మారే వాళ్లని ప్రజలు నమ్మరు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దస్రునాయక్



నవతెలంగాణ -కొండమల్లేపల్లి

తమ స్వార్థాల కోసం, అవకాశాల కోసం పూటకో పార్టీ మారే స్వార్థ రాజకీయ నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మరని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దస్రునాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధి నాయకులు మొన్న బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసినటువంటి టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పార్టీని నమ్ముకుని ఉన్నారని మధ్యలో వచ్చిన నాయకులు మధ్యలోనే స్వార్థం కోసం డబ్బుల కోసం మధ్యలో నే పోతారని ఇలాంటి రాజకీయ నాయకులు ప్రజలు ఎవ్వరు నమ్మరు అన్నారు. లీడర్లు పోయినంత మత్రాన బి ఆర్ఎస్ పార్టీ క్యాడర్ కోదన్నారు. రేపు జరగబోయేటటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆర్ తులసి రామ్ నాయక్, మాజీ సర్పంచ్ గుండబోయిన లింగం యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఏరుకొండ చంద్రయ్య, పెద్దశెట్టి సత్యం, వెంకటయ్య, ఇస్లావత్ గోవింద్, బొడ్డుపల్లి శ్రీను, కే. రజనీకాంత్, జబ్బు యాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో కేఎస్ఎం కళాశాల శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు మంగళవారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరంనేషనల్ హెల్త్ స్కీమ్ వైద్య బృందం, జ్యోతి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 70 మందికి వైద్య పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిక్షమయ్య , ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్ కోటయ్య,ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు యమ్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్, డాక్టర్ టి.రవి, జ్యోతి బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ సైదులు , జాఫర్, ఫార్మసిస్ట్ శైలజ, ఏఎన్ఎం అంజమ్మ పాల్గొన్నారు.

రేపటి నుండి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చండూర్

మండలంలోని తుమ్మల పల్లి గ్రామంలో ఈ నెల 20 నుండి 27వతేదీవరకు రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ గజ్జల కృష్ణా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22న స్వామివారి కల్యాణం,25న విమాన రథోత్సవం,26న అగ్ని గుండాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

హిందీ పరీక్షకు వందశాతం హాజరు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

పదోతరగతి పరీక్షల్లో మంగళవారం జరిగిన హిందీ పరీక్షకు మండల పరిధిలోని ఐదు కేంద్రాల్లో వందశాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 179 మంది విద్యార్థులకు గాను 179 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. శ్రీ చేతన పరీక్ష కేంద్రంలో 139 మంది విద్యార్థులకు 1 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎస్పీఆర్ పరీక్షా కేంద్రంలో 220 విద్యార్థులకు గాను 220 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78 మంది విద్యార్థులకు 78 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80 మంది విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో 696 మంది విద్యార్థులు పరీక్ష రాశారని మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎస్సై రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో బస్సులలో, రహదారిపై వచ్చి పోయే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాటాడుతూ ఎలక్షన్స్ కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు, వ్యాపారులు 50 వేల రూపాయల నగదు కంటే ఎక్కువ నగదును, బంగారాన్ని వెంట తీసుకు వెళ్లరాదన్నారు. అంతకుమించి ఎక్కువ నగదును తీసుకువెళ్లాలంటే తప్పనిసరిగాడబ్బుకు సంబంధించిన పత్ర వివరాలు ఉండాలని అన్నారు ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలి



- స్వాధీనం చేసుకున్న నగదును సీసీ కెమెరాల నియంత్రణలో ఉంచాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. మంగళవారం ఉదయాదిత్య భవన్లో ఎఫ్ఎస్‌టి,ఎస్ఎస్‌టి బృందాలను ఉద్దేశించి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో భాగంగా అనుమతులు తీసుకున్నది, లేనిది, అదే విధంగా ర్యాలీల అనుమతులు, ఇతర అనుమతులను పరిశీలించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల పైన ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు. అందువల్ల తనిఖీలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఎక్కడైనా నగదు స్వాధీనం చేసుకున్నప్పుడు సంబంధిత పోలింగ్ స్టేషన్లో సీసీటీవీ కెమెరా నియంత్రణలో ఉంచాలని, నగదు స్వాధీనం చేసుకున్న విషయాన్ని తక్షణమే జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీకి తెలియజేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ అనుమానం వచ్చినచోట ఎస్ఎస్‌టి బృందాలు మొత్తం సంఘటనను వీడియోగ్రఫీ చేయాలన్నారు. బృందాలు నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధులకు నియమించబడిన అన్ని బృందాలు చెక్ పోస్టులలో అందుబాటులో ఉండాలని తెలిపారు. ఒక్కోసారి ఎఫ్ఎస్ టి నివేదిక ఆధారంగానే ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఆర్వోలు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నరసింహుని దివ్య విమాన రథోత్సవం

- గరుడ వాహన సేవలో నరసింహుడు
- ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్





యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు తొమ్మిదవ రోజు మంగళవారం వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నిత్యారాధనల అనంతరం లక్ష్మీ నరసింహ స్వామిని శ్రీ మహావిష్ణు అలంకారము గావించి గరుడ వాహన సేవలో అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు, ఉప ప్రధానార్చకులు, అర్చక బృందం, వేద పండితులు, పారాయనీకులు అత్యంత వైభవంగా ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగించిరి. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య వైభోగాన్ని సాక్షాత్ శ్రీమహావిష్ణువు అలంకారంలో గరుడ వాహన సేవలో భక్తకోటికి దర్శన భాగ్యం కలిగింది. వైష్ణవ సంప్రదాయంలో గరుడని పెరియతిరువడి అని సంబోధిస్తారు. గరడుడు భగవానునికి దాసుడిగా, సఖుడిగా, వాహనంగా, ఆసనముగా, ధ్వజముగా, గొడుగుగా, వివిధ రూపాలలో అనేక కైంకర్యములు నిర్వహిస్తారు. వేదవేద్యుడైన భగవానుడు వేద స్వరూపుడైన గరుడుడిని అధిరోహించి భక్తులకు దర్శనము కలిగించుట ఎంతో విశిష్టమైనది. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా నరసింహుని దివ్య విమాన రథోత్సవం..

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవమూర్తులను ఊరేగింపు వేడుకగా రథారూఢులను గావించి భక్తుల ఆనందోత్సాహముల మధ్య భజన కోలాటముల, నృత్యముల, మేళవాయిద్యములతో వేడుక నిర్వహించారు. ఎంత చూసినా తనివితీరని వేడుక ఈ రథోత్సవ వేడుక. ఈ అపూర్వమైన వేడుక జయహోనారసింహ జయ జయ నరసింహ అంటూ ఈ వేడుక దివ్య విమాన రథోత్సవముగా నిర్వహించారు. రథం శరీరం పురుషస్య అంటూ ఈ దేహము ఒక రథమని, ఇంద్రియములు అశ్వములని, వాటి పగ్గాలను బిగబట్టి దేహమనే రథాన్ని సుఖమైన మార్గంలో నడిపేవాడుగా జీవుడని భగవానుడు రక్షిస్తాడని ఈ వేడుకలోని అంతరార్థం తెలియజేయుచున్నది.

ఆమె దేశానికే కాదు ప్రపంచానికి ఆదర్శమూర్తి

- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి
- ఎంవీఎన్‌ట్రస్ట్, సత్యవతి హాస్పిటల్ ఆధ్వర్యంలో మల్లుస్వరాజ్యం వర్ధంతి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నైజాములకు ఎదురొడ్డి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దేశానికే కాదు ప్రపంచానికే మహిళా పోరాటపటిమను చాటి చెప్పిన ఆదర్శమూర్తి సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యమని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ రోడ్డులోని సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం డాక్టర్ అరుణ్, ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కినపల్లి మీనయ్య మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితమైన కాలంలో తుపాకి చేత పట్టి, గుర్రం స్వారీ చేసి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని తెలంగాణ సాయిధరైతంగా పోరాటాన్ని ముందుకు నడిపిన వీర వనిత అని కొనియాడారు. సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ రామ్ మనోహర్ మాట్లాడుతూ ఎం వి ఎన్ ఇంట్రెస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఇద్దరు నిరుపేదలకు మోకాలు చిప్ప మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన బొక్క వినోద కు విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్య నిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి, సత్యవతి హాస్పిటల్ యజమాన్యం సూరపల్లి సత్యనారాయణ, డాక్టర్ చైతన్య కంప్యూటర్ ఫ్యాకల్టీ శంకర్, అక్కినపల్లి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కోడ్ అమలులో ఉన్నప్పుడు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టొద్దు

- కొనసాగుతున్న పనులు టెండర్ ప్రక్రియ
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వివిధ శాఖల ద్వారా నాన్ స్ట్రాట్ (పనులు ప్రారంభించినవి) పనుల వివరాలను సత్వరమే అందచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల ఇంజనీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ కు ముందు జరుగుతున్న పనులు అలాగే కోడ్ తదుపరి ఉన్న పనులు, టెండర్ ప్రక్రియలో గల పనుల వివరాలు సత్వరమే అందించాలని సూచించారు.జిల్లాలో మోడల్ కోడ్ కాండక్ట్ అమలులో ఉన్నందున నాలుగు నియోజక వర్గాల్లో ఎక్కడ కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టరాదని సూచించారు.కోడ్‌కు ముందు జరుగుతున్న పనులు యథావిధిగా కొనసాగింపులు చేసుకోవచ్చని సూచించారు. పనులు టెండర్ ప్రక్రియలో ఉన్న నివేదికలో చూపాలని, అలాగే ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడితే బాధ్యులను చేస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్.లత, ఎంసీసీ నోడల్ అధికారి డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఈఈపీఆర్ ఎం.వెంకటేశ్వరరావు,ఇరిగేషన్ ఈఈ రమేశ్, ఆర్అండ్‌బీ ఈఈ భాస్కర్‌రావు, టీఎస్ఐడీసీ రమేశ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఈ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకే మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పోతురాజు రజిని ఎంపికైనప్పటినుండి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో తామందరూ విసిగిపోయామని, ఎవర్ని సంప్రదించకుండా ఎలాంటి తీర్మానాలు లేకుండా అధికారులతో కుమ్మక్కై అధిక బిల్లులు స్వాహా చేశారని, స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం, మున్సిపల్ కార్యాలయంలో అక్రమంగా ఉద్యోగాలు నియమించడం పలు కారణాలవల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం తీర్మానం చేశామని,ఇందులో స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు ప్రమేయం లేదని మంగళవారం అఖిలపక్షం మున్సిపల్ కౌన్సిలర్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు.పోతరాజు రజిని చేసిన అవినీతి అక్రమాలను కచ్చితంగా బట్టబయలు చేసి ప్రజలకు వివరిస్తామని చెప్పారు.పేద దళితుల దగ్గర దళితబంధు పథకంలో లక్షల రూపాయలు వసూలు చేసిన తనకు దళిత అనే పదం మాట్లాడే అర్హత లేదని చెప్పారు.ఆమె నాలుగేండ్ల పాలనంతా అవినీతిమయమన్నారు.ఏనాడూ సాటి మహిళా కౌన్సిలర్స్ అనే గౌరవం ఇవ్వకుండా నియంతృతంగా వ్యవహరించిందన్నారు.కేవలం సంవత్సరంలో రెండు మూడు సార్లు మాత్రమే మున్సిపల్ సమావేశాలు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో నిర్వహించి సమావేశంలో ఎవరిని మాట్లాడనీయకుండా గొంతు నొక్కేశారన్నారు.రాష్ట్రంలో అవినీతిలో మొదటి స్థానం తిరుమలగిరి మున్సిపాలిటీకే దక్కుతుందన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కౌన్సిలర్లు చాగంటి అనసూయ, పొన్నంరాజ్యలక్ష్మి,ఫత్తేపురం సరిత, కుదురుపాక శ్రీలత, కన్నబోయిన రేణుక,గిలకత్తుల ప్రియులత రాము గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల నియమావళి ప్రకారం తనిఖీలు పటిష్టంగా చేయాలి



- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఎన్నికల నియమావళి ప్రకారం తనిఖీలు పటిష్టంగా చేయాలని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. సూర్యాపేట రూరల్ పరిదిలో గల జాతీయ రహదారి 65పై జనగాం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీని ఆయన పరిశీలించారు.తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందికి సలహాలు, సూచనలు తెలిపారు. సామాన్య ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా, నిబంధనల మేరకు వాహనాల తనిఖీలు పటిష్టంగా చేయాలని ,అక్రమ రవాణాను నిరోధించాలని ఆదేశించారు.సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు.అంతరాష్ట్ర ఇంటిగ్రేటర్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవి,సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ బాలునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

మెండే మల్లయ్యకు నివాళులు



చిట్యాలటౌన్: సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య మామ మెండే మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మంగళవారం ఉరుమడ్లలో జరిగిన దశదినకర్మలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పాల్గొని మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య సీపీఐ(ఎం) సానుభూతిపరులుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలకు సహకరించే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మండల కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, సిపిఎం నాయకులు గట్టయ్య ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కావాల్సిన పెట్రోల్ నిల్వలను అందుబాటులో ఉంచాలి

- బ్యానర్లు, పోస్టర్లను వెంటనే తొలగించాలి
- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

పెట్రోల్ బంకుల యజమానులు ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి జిల్లా ప్రజలకు కావాల్సిన పెట్రోల్, డీజిల్ నిల్వలను అందుబాటులో ఉంచాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం ఆయన తన చాంబర్లో పెట్రోల్ బంకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని బంకులలో ఎయిర్ ఫిల్లింగ్, మరుగుదొడ్లను అందుబాటులోకీ తేవాలని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా అధికారుల వాహనాలు, అంబులెన్సులకు, ఏదేని అత్యవసరాలకు ప్రభుత్వ కోటా క్రింద 4000 లీ. డీజిల్, 2000 లీ. పెట్రోల్ స్టాకు ను రిజర్వులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెట్రోల్ బంకులలో ప్రజా ప్రతినిధులకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భువనగిరి ఎంపీ సీటు బెంగళూరు చేతిలో

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి టికెట్ ఖరారు?

నవతెలంగాణ-భువనగిరి

నిప్పు లేనిదే పొగ రాదంటారు అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనేది ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ఉన్న డికె శివకుమార్ చేతిలోకి వెళ్లిపోయింది. బీఆర్ఎస్ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి భువనగిరి పార్లమెంట్ టికెట్ ఖరారు అయినట్టు పలు వార్తలు వస్తున్నాయి. పది రోజులుగా వస్తున్న ఈ వార్తలు నేటికీ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించలేదు. అధికారం కోల్పోయిన వ్యక్తి పట్టుమని మూడు నెలలు ఆగలేడా అంటూ ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పైళ్ల శేఖర్ రెడ్డిని ఉద్దేశించి యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లిలో తీవ్ర విమర్శలు చేశారు. పైళ్ల శేఖర్ రెడ్డి కుంభ అనిల్ కుమార్ రెడ్డి బెంగళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కలిసి పని చేశారని వారు మంచి స్నేహితులని సమాచారం. రాజకీయాల వల్ల ఇద్దరు విడిపోయి రెండు పార్టీల తరఫున భువనగిరి నియోజకవర్గంలో పనిచేశారు. శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పై అసంతృప్తిగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. అతని రాకను పైళ శేఖర్ రెడ్డి స్వాగతించడమే కాకుండా వెంట పెట్టుకొని తిరిగారు. కాంగ్రెస్ పార్టీ కిందిస్థాయి నాయకులు తిరిగి కాంగ్రెస్‌లో చేరమని ఒత్తిడి చేయడం రేవంత్ రెడ్డి స్వాగతించడంతో తిరిగి కాంగ్రెస్లో చేరారు ఎమ్మెల్యే పదవిని దక్కించుకున్నారు. కానీ మొదటి నుండి పనిచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు అతను పార్టీ మారడం ఏమిటని ప్రశ్నించినా కాంగ్రెస్ గెలుపు కోసం తీవ్రమైన కృషిచేసి కుంభం గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు. ప్రస్తుతం వారందరూ పైళ్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ఆహ్వానిస్తున్నారు. రానున్న ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడును బీఆర్ఎస్ అభ్యర్థులను ఎదుర్కోవాలంటే భువనగిరి, ఆలేరు నియోజకవర్గం పైళ్ల శేఖర్ రెడ్డిని తీసుకురావాలని భావిస్తున్నారు. ఇటీవల వారం రోజుల క్రితం భువనగిరి న్యూ వివేరాలో భువనగిరి ఆలేరు జనగామ ఇబ్రహీంపట్నం కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైళ్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్లో చేరికను ఎంపీ టికెట్ ఇవ్వడం పట్ల సమాలోచనలు చేసి ఏకాభిప్రాయం కొచ్చినట్టు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటే ధన బలము, ప్రజాబలం ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డిని ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వెనక ప్రస్తుత నల్గొండ ఎమ్మెల్యే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హస్తం ఉన్నట్లు సమాచారం. పైళ్ల రాకను కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూర్తిగా స్వాగతించడంతోపాటు ఎంపీ టికెట్ ఇప్పించే బాధ్యతలు తీసుకున్నట్లు తెలిసింది. కాంగ్రెస్, బిజెపి,, బీఆర్ఎస్ సిపిఎంల మధ్య భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పోరాహెహోరీ పోరు జరగనుంది.

సమాధానం దాటవేస్తున్న పైళ్ల

బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరుతున్నారా ? కాంగ్రెస్ భువనగిరి ఎంపీ టికెట్టు మీకు దక్కుతుందన్న ప్రచారంపై మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని సంప్రదించగా అతను సమాధానాన్ని దాటవేశారు. అలాంటి ఆలోచన లేదంటూనే రాజకీయ పరిణామాలను ప్రస్తావించారు. ప్రస్తుతం తను కుటుంబంతో గడుపుతున్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతిచెందిన సంఘటన సోమవారం రాత్రి కిష్టాపురం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం...దామరచర్ల మండలం లావురి బిక్యతండా కి చెందిన భూక్యా నాగు(22) డెకరేషన్ పనులు చేస్తుంటాడు. సోమవారం మిర్యాలగూడలో ఓ ఫంక్షన్‌కి డెకరేషన్ చేసిన నాగు తన మిత్రుడు దావీదుతో కలిసి బైక్ పై దామరచర్ల వెళ్తుండగా మండలంలోని కిష్టాపురం గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం వీరి ద్వి చక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఘటనలో నాగు అక్కడికక్కడే మృతి చెందగా దావీదుకు స్వల్ప గాయాలయ్యాయి .మృతుని బావ సైదులు ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.